بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 01.06.2018 (Telugu)**

# ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గా॥ అనుచరులు హజ్రత్ ఉకాష బిన్ ముహ్‌సిన్, హజ్రత్ ఖార్జ బిన్ జైద్, హజ్రత్ జియాద్ బిన్ వలీద్, హజ్రత్ మ'తబ్ బిన్ అబీద్, హజ్రత్ ఖాలిద్ బిన్ బకీర్ రజియల్లాహు అన్‌హుమ్ గారల నిరుపమాణ త్యాగముల విశ్వాసభరిత ప్రస్థావన
# గా॥ ఇస్మాయిల్ మాలాఘాలా ముబల్లిఘ్ సిల్సిల యుగాండ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన, సద్గుణముల ప్రస్థావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 01.06.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనుచరులు హజ్రత్ ఉకాష మిన్ మిహ్‌సన్ వుండిరి. హజ్రత్ ఉకాష మిన్ మిహ్‌సన్ పెద్ద అనుచరులలో పరిగణింపబడేవారు. బదర్ యుద్ధములో వారు అశ్వముతో పాల్గొనిరి. ఆ రోజు వారి ఖడ్గము విరిగి పోయెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక కర్ర అందించిరి. అది వారి చేతిలో అతి పదునైన ఇనుప ఖడ్గముగా మారెను. వారు దానితోటే యుద్ధము చేయుచుండగా విజయము వరించెను. ఈ ఖడ్గముతోనే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొనిరి. వారు మృతి చెందేంత వరకు ఈ కర్ర ఖడ్గము వారి వద్ద వుండెను. దాని పేరు ఔన్. మీరు లెక్క చేయకుండానే స్వర్గములో ప్రవేశింతురని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభవార్త అందించిరి. అరబ్బులలోని ఉత్తమోత్తమ రోధకుడు మనతో పాల్గొంటున్నాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనగా అతడెవరు! అని అనుచరులు అడిగిరి. ఉకాష మిన్ మిహ్‌సన్ అని వారు సమాధానమిచ్చిరి. హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సమాజము నుండి 70 వేల బృందము స్వర్గములో ప్రవేశించును. వారి ముఖములు పున్నమి చంద్రుని వలె ప్రకాశించుచుండును. హజ్రత్ ఉకాష మిన్ మిహ్‌సన్ నిలబడి ఓ రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం అల్లాహ్ నన్ను కూడ వారిలో చేర్చాలని ప్రార్థన చేయగలరని వేడుకొనిరి. ఇతన్ని కూడ వారిలో చేర్చుమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అనంతరం అన్సారులలోని ఒకరు నిలబడి ఓ రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం నన్ను కూడ అల్లాహ్ తఆలా వారిలో చేర్చాలని ప్రార్థన చేయగలరని అనెను. ఈ అవకాశమును ఉకాష నీ కంటే ముందు కైవసం చేసుకొనెనని రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం బదులిచ్చిరి. వివిధ యుద్ధములలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారిని సైన్యాధికారిగా నియమించి పంపిరి. హిజ్రి 6వ సం॥ రబీవుల్ అవ్వల్‌లో ముస్లిములకు నాయకునిగా హజ్రత్ ఉకాషను నియమించి బనీ అసద్‌ను ఎదురించుటకు పంపిరి. ఈ వర్గము ఒక చెలిమ వద్ద విడిది చేసి వుండెను. దాని పేరు ఘమర్ కాగా ఇది మదీనా నుండి మక్కాకు వెళ్లే దారిలో కొన్ని రోజుల ప్రయాణ దూరములో వుండెను. అవిశ్వాసులు దుర్మార్గానికి పాల్పడక ముందే వారిని నిలువరించాలని ఉకాష బృందము అతి వేగంగా ప్రయాణించి అక్కడికి చేరెను. కాని ముస్లిముల రాక విషయము వారికి తెలిసినందున వారు అక్కడి నుండి పలాయనమైరి. కనుక ఉకాష వారి బృందము తిరిగి మదీనా చేరుకొనిరి. అక్కడ ఎలాంటి యుద్ధము సంభవించలేదు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి. అన్నసర్ అధ్యాయము రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లంపై అవతరించగా అజాన్ ఇవ్వాలని వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం బిలాల్‌ను ఆజ్ఞాపించిరి. నమాజ్ తరువాత వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం ఒక ఖుత్బా ప్రసంగించిరి. దానిని విని ప్రజలు చాలా రోధించిరి. ఓ ప్రజలారా! నేనెలాంటి ప్రవక్తనని వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం అడిగిరి. ప్రజలిట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ తఆలా మీకు సత్ఫలితము నొసంగుగాక! మీరు ఉత్తమోత్తమ ప్రవక్త. కరుణించు తండ్రి వలె మాకు మీరున్నారు. కరుణించు, ఉపదేశించు సోదరుని వలె మీరున్నారు. అల్లాహ్ తఆలా సందేశములు మీరు మాకందించారు. అతని దివ్యవాణి అందించిరి. మంచి ఉపదేశముతో మమ్ములను దేవుని మార్గము వైపు ఆహ్వానించిరి. ప్రవక్తలకు ఇచ్చే విధముగా అల్లాహ్ తఆలా మీకు ఉత్తమోత్తమ ప్రతిఫలము నొసంగుగాక! వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ముస్లిముల వర్గము! మీపై అల్లాహ్, నా

హక్కును ప్రమాణముగా చేసి నేను అడుగుచున్నాను. నా తరుపున ఎవరిపైనా హింస, అన్యాయము జరిగినచో నిలబడి నాతో ప్రతీకారము తీర్చుకోవచ్చును. కాని ఎవరు నిలబడ లేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ సారి ప్రమాణము పేరున అడిగిరి. కాని ఎవరు నిలబడలేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడవ సారి ప్రమాణము పేరున ఇట్లడిగిరి. నా తరుపున ఎవరిపైనా హింస, అన్యాయము జరిగినచో నిలబడి ప్రళయ దినమున తీర్చుకునే బదులు నాతో ప్రతీకారము తీర్చుకోవచ్చును. అప్పుడు ప్రజల మధ్య నున్న ఉకాష నామము గల ఒక వృద్ధుడు నిలబడెను. ముస్లిములను దాటుచు వారు ముందుకు వచ్చి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట నిలబడిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల! నా తల్లిదండ్రులు మీపై త్యాగమగుదురు గాక! మీరు పదే పదే ప్రమాణము పేరున అడగనిచో నేను నిలబడే వాడిని కాదు. నేను మీతో ఒక యుద్ధములో పాల్గొంటిని. తిరుగు ప్రయాణములో నా ఒంటె మీ ఒంటెకు సీమపములో చేరెను. మీ పాదములను ముద్దాడుటకు నేను ఒంటె దిగి మీ వద్దకు వచ్చితిని. కాని మీరు తమ కర్రతో కొట్టిరి. అది నా వీపున తగిలెను. ఆ కర్రతో మీరు ఒంటెను కొట్టిరా లేక నన్ను కొట్టిరా నాకు తెలియదు. అల్లాహ్ వైభవ ప్రమాణము! అల్లాహ్ తఆలా ప్రవక్త ఉద్దేశపూర్వకముగా నిన్ను కొట్టలేదని రసూలుల్లాహ్ సల్లం సమాధానమిచ్చిన అనంతరం వారిట్లనిరి. ఓ బిలాల్! ఫాతిమా వద్దకు వెళ్లి ఆమెతో ఆ కర్ర తీసుకొని రా! హజ్రత్ బిలాల్ వెళ్లి హజ్రత్ ఫాతిమాతో ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె! నాకు కర్ర ఇవ్వండి. హజ్రత్ బిలాల్ మస్జిద్ వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆ కర్ర అందించిరి. ఆ కర్ర వారు ఉకాషకు అందించి, ఓ ఉకాష కొట్టమని అనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు నన్ను కొట్టినప్పుడు నా వీపున వస్త్రము లేకుండెనని అనెను. కనుక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వీపు నుండి వస్త్రము తొలగించిరి. అందుకు ముస్లిములు అభిమానముతో రోధించడం మొదలు పెట్టి, ఓ ఉకాష! నీవు నిజముగనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కొట్టుతావా అని అడిగిరి. కాని వారి సల్లల్లాహు అలైహి వసల్లం శరీర తెల్లదనమును ఉకాష చూడగానే అభిమానముతో ముందుకు వచ్చి వారి శరీరమును ముద్దాడడం మొదలు పెట్టిరి. మీతో ప్రతీకారము తీర్చుకొనుటకు ఎవరు ఆలోచించగలరు. ప్రతీకారమైనా తీసుకోవలెను లేదా క్షమించవలెనని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అల్లాహ్ ప్రళయ దినమున నన్ను క్షమించుననే ఆశతో నేను క్షమించుచున్నానని ఉకాష అనిరి. అప్పుడు ప్రజలనుద్దేశించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. స్వర్గములో నా మిత్రున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవచ్చును. ముస్లిములు వెంటనే నిలబడి హజ్రత్ ఉకాష నుదుటిని ముద్దాడడం, వారికి శుభాకాంక్షలు తెలపడం మొదలు పెట్టిరి. నీవు చాలా గొప్ప స్థాయినందుకొంటివి, నబీ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రుత్వమును పొందితివి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్‌లో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి హజ్రత్ ఉకాషను మార్గభ్రష్టులను శిక్షించుటకు పంపిరి. శత్రువుల వార్తలు తీసుకొని రావలెనని హజ్రత్ హజ్రత్ ఉకాష బిన్ మిహ్సన్, హజ్రత్ సాబిత్ బిన్ అక్రమ్‌ను ఖాలిద్ బిన్ వలీద్ పంపిరి. వారిద్దరు అశ్వముపై స్వారి అయిరి. హజ్రత్ ఉకాష అశ్వము పేరు అర్రజామ్ కాగా హజ్రత్ సాబిత్ అశ్వము పేరు అల్ ముహ్‌బిర్‌గా వుండెను. వీరిద్దరు తలీహ, అతని సోదరుడు సలీమాకు తారస పడిరి. ముస్లిముల కదలికలు తెలుసుకొనుటకు వారిద్దరు సైన్యము కంటే ముందుండిరి. తలీహ హజ్రత్ ఉకాషకు ఎదురు వచ్చెను. సల్మ హజ్రత్ సాబిత్‌కు ఎదురు వచ్చెను. ఆ సోదరులిద్దరు ఆ ఇద్దరు అనుచరులను హతమార్చిరి. హిజ్రి 12వ సం॥ ఈ సంఘటన సంభవించెను. ఈ విధముగా వారు అమరులైరి.

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరులు హజ్రత్ ఖార్జ బిన్ జైద్ వుండిరి. ఖజ్రజ్‌లోని అఘజ్ వంశమునకు హజ్రత్ ఖార్జ బిన్ జైద్ చెందివుండిరి. హజ్రత్ ఖార్జ కుమార్తె హజ్రత్ హబీబహ్ బిన్తె ఖార్జ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు సతీమణిగా వుండిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు కుమార్తె ఉమ్మె కుల్సూమ్ వీరికే జన్మించిరి. హజ్రత్ ఖార్జ బిన్ జైద్ మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. వీరి వర్గము ధనికమైనది. వారిని పెద్ద అనుచరులలో పరిగిణంచేవారు. వారు ఉఖ్బాలో బైఅత్ చేసిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు మదీనాకు వలస వచ్చిన తరువాత హజ్రత్ ఖార్జ బిన్ జైద్ గృహములోనే విడిది చేసిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ ఖార్జ ఉహద్ యుద్ధములో అతి వీరోచితంగా యుద్ధము చేయుచు అమరులైరి. బాణములకు గురైరి. వారికి 13 కంటే ఎక్కువ గాయాలయ్యెను. గాయాలతో అచేతనంగా పడి వుండగా వారి వద్ద నుండి సఫ్వాన్ ఉమయ్య వెళ్లెను. అతడు వారిని గురించి దాడి చేసి వారిని హతమార్చెను. అనంతరం వారి

చెవులు, ముక్కు కోసివేసెను. బదర్‌లో అబూఅలీని అనగా నా తండ్రి ఉమయ్య బిన్ ఖల్ఫ్‌ను హతమార్చిన వారిలో ఇతడు కూడ వుండెనని అనెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరునలను హతమార్చి నా మనసుకు శాంతి కలిగించుకొనుటకు నాకిప్పుడు అవకాశము వచ్చెనని అనెను. అతడు హ॥జ్రత్ అబెన ఖౌఖల్, హ॥జ్రత్ ఖార్జ బిన్ జైద్, హ॥జ్రత్ ఔస్ బిన్ అర్ఖమ్‌ను హతమామర్చెను.

హ॥జ్రత్ ఖార్జ, వారి సల్లం చిన్నాన కుమారుడైన హ॥జ్రత్ సాద్ బిన్ రబీ ఇద్దరిని ఒకే సమాధిలో పెట్టనైనది. ఒక కథనము ఇట్లు గలదు. ఉహద్ రోజున హ॥జ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ గట్టిగా ఇట్లు ప్రకటించుచుండెను. ఓ ముస్లిములారా! అల్లాహ్, తమ ప్రవక్తతో కలిసి వుండుము. మీరు మీ ప్రవక్త పట్ల అవిధేయత వహించినందున మీపై ఈ ఆపద పడినది. అతడు మీకు సహకరించునని వాగ్దానము చేసెను. కాని మీరు సహనం వహించలేదు. అనంతరం హ॥జ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ స్వయముగా తమ రక్షక కవచం విడిచిరి. మీకు దీని అవసరం వుందా అని హ॥జ్రత్ ఖార్జ బిన్ జైద్‌ను అడిగిరి. మీరు ఆశించుచున్నదే నేను కూడ ఆశించుచున్నానని ఖార్జ సమాధానమిచ్చిరి. అనంతరం వారు శత్రువుతో పోరాడిరి. మా అల్లాహ్ వద్ద మాకెలాంటి సాకు లేదా నిదర్శనము వుండదని హ॥జ్రత్ ఖార్జ అనుచుండిరి. హ॥జ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ ను సుఫ్యాన్ బిన్ ఆబ్దె షంస్ సల్మా హతమార్చెను. బాణముల వలన ఖార్జ బిన్ జైద్‌నకు పది గాయాలయ్యెను. హ॥జ్రత్ మాలిక్ బిన్ దుఖ్షమ్ ఉహద్ యుద్ధము రోజున హ॥జ్రత్ ఖార్జ బిన్ జైద్ సమీపము నుండి వెళ్లిరి. హ॥జ్రత్ ఖార్జ గాయములతో అచేతనంగా కూర్చొని వుండిరి. వారికి సుమారు పదమూడు తీవ్ర గాయాలయ్యెను. హ॥జ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైన విషయము మీకు తెలియదా అని అడిగిరి. బదులుగా హ॥జ్రత్ ఖార్జ ఇట్లనిరి. వారు అమరులైనచో నిశ్చయముగా అల్లాహ్ సజీవముగా వున్నాడు. అతడు మరణించడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమందించిరి. మీరు కూడ మీ ధర్మము కొరకు యుద్ధము చేయుము.

ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు హ॥జ్రత్ జియాద్ బిన్ లబీద్ వుండిరి. ఉఖ్బ సానియాలో 70 మంది అనుచరులతో వారు హాజరై ఇస్లాం స్వీకరించిరి. ఇస్లాం స్వీకరించిన తరువాత వారు మదీనా తిరిగి రాగానే తమ వర్గము బనూ బయాజలోని విగ్రహములను విరగ్గొట్టిరి. అనంతరం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాకు వచ్చి, అక్కడే వుండిపోయిరి. ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసిన తరువాత వారు కూడ మదీనాకు వచ్చేసిరి. అందుకే జియాద్‌ను ముహాజిర్ అన్సారి అంటారు. హ॥జ్రత్ జియాద్ బదర్ యుద్ధము, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనా చేరినప్పుడు బనూ బయాజ వర్గ వీధి నుండి వెళ్లుచుండగా హ॥జ్రత్ జియాద్ స్వాగతం పలికి, నివాసముండుటకు తమ గృహమును చూపిరి. నా ఒంటెను వీడుము. ఇది తన నివాసమును తానే నిర్ణయించుకొనునని ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం  సమాధానమిచ్చిరి. ముహ॥ర్రమ్ 9 హి॥జ్రిలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానము, జకాత్ వసూలు చేయుటకు విడి విడిగా వ్యక్తులను నియమించిరి. అప్పుడు హజర్‌మౌత్ ప్రాంతములో వసూలు చేయుటకు హ॥జ్రత్ జియాద్‌ను నియమించిరి. హ॥జ్రత్ ఉమర్ కాలము వరకు వారు ఇదే సేవలో కొనసాగిరి. ఈ సేవ నుండి విరమణ పొందిన తరువాత వారు కూఫలో నివాసమేర్పరచుకొనిరి. అక్కడే హి॥జ్రి 41వ సం॥ మృతి చెందిరి.

ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు హ॥జ్రత్ ముతిబ్ బిన్ ఉబైద్ వుండిరి. హ॥జ్రత్ ముతిబ్ బిన్ ఉబైద్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వారు యౌముర్రజీలో అమరులైరి. హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఇట్లు వ్రాసిరి. ఆ రోజులు ముస్లిముల కొరకు చాలా కఠినమై వుండెను. నలు వైపుల నుండి ఆన్‌హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు భయానక వార్తలు అందుచుండెను. కాని అన్నిటికంటే ఎక్కువ వారికి మక్కా ఖురైషీల వలన భయముండెను. ఎందుకనగా వారు ఉహద్ యుద్ధము వలన మరింత అభయులైరి. ఈ ప్రమాదమును పసిగట్టి వారు హి॥జ్రి 4వ సం॥ సిఫర్ నెలలో తమ పది అనుచరులను ఒక బృందముగా సిద్ధము చేసి వారిపై అహ్సన్ బిన్ సాబిత్‌ను సైన్యాధికారిగా నియమించి ఇట్లు ఆదేశించిరి. గుప్తముగా మక్కాకు సమీపమునకు వెళ్లి ఖురైషీయుల కదలికలు తెలుసుకొని, వారి సన్నాహాలు, కదలికల గురించి నాకు సమాచారము పంపుచుండుము. ఈ బృందము ఇంకా బయలు దేరక ముందే అజల్, ఖార వర్గముల కొందరు వ్యక్తులు వారి సల్లం వద్దకు చేరుకొని, మా గర్గముల నుండి చాలా మంది ఇస్లాం వైపు ఆకర్షితులైనారు. మమ్ములను ఇస్లాంలో చేర్పించుకొని మాకు

ఇస్లాం నేర్పుటకు కొందరు వ్యక్తులను మాతో పంపగలరని వేడుకొనిరి. కదలికలు తెలుసుకొనుటకు సిద్ధము చేసిన బృందమునే ఆన్‌హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరితో పంపిరి. కాని తరువాత తెలిసిన దాని ప్రకారము వీరు అబద్ధీకులై వుండిరి. బనూ లిహ్‌యాన్ ప్రేరేపించినందున వీరు మదీనాకు వచ్చి వుండిరి. వారు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్‌నకు ప్రతీకారము తీర్చుకొనుటకు ఈ పన్నాగం పన్నిరి. అనగా ఈ సాకుతో ముస్లిములు మదీనా నుండి బయలు దేరగా వారిని హతమార్చవచ్చును. అజల్, ఖారహ్‌కు చెందిన ఈ మోసగాళ్లు అస్ఫాన్, మక్కా మధ్యకు చేరిన తరువాత ముస్లిములు మాతో వున్నారు, మీరు రాగలరని బనూ లిహ్‌యాన్‌కు రహస్యముగా సమాచారము పంపిరి. కనుక బనూ లిహ్‌యాన్‌కు చెందిన 200 నవయువకులు, వారిలో 100 మంది గురిగాళ్లను ముస్లిముల వెనుక పంపిరి. రజీ ప్రాంతములో వారిని పట్టుకొనిరి. పది మంది రెండు వందల మందిని ఎలా ఎదురించగలరు. కనుక తక్షణమే ఈ అనుచరులు సమీప పర్వతమెక్కి పోరటానికి సిద్ధమైరి. మేము మిమ్ములను హతమార్చము, మీరు పర్వతము దిగి రావలెనని అవిశ్వాసులు ప్రకటించిరి. మీ వాగ్దానముపై మాకెలాంటి నమ్మకము లేదని ఆసిమ్ రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి. అనంతరం ఆకాశము వైపు చూస్తూ ఓ అల్లాహ్! నీవు మా స్థితిని చూస్తున్నావు, మా ఈ పరిస్థితి గురించి తమ ప్రవక్తకు సమాచారమివ్వగలవని వేడుకొనిరి. అనంతరం ఆసిమ్ వారి మిత్రులు పోరాడుచు ప్రాణాలర్పించి, అమరులైరి.

మరొక అనుచరుడు హ|్రజత్ ఖాలిద్ బిన్ బకీర్ వున్నారు. హ|్రజత్ ఖాలిద్ బిన్ బకీర్, ఆఖిల్, హ|్రజత్ ఆమిర్, హ|్రజత్ అయాస్ కలిసి దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. ఆ నలుగురు సోదరులు దారె అర్ఖమ్‌లో అందరి కంటే ముందు ఇస్లాం స్వీకరించిరి. హ|్రజత్ ఖాలిద్ బీన్ బకీర్ మరియు హ|్రజత్ జైద్ బిన్ దస్న మధ్య రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర సంబంధము ఏర్పరచిరి. వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. 34 సం॥ వయసులో రజీ యుద్ధములో ఆసిమ్ బిన్ సాబిత్, ముర్షిద్ బిన్ అబీ ముర్సిద్ ఘన్వీతో కలిసి అజల్, ఖారహ్ వర్గములతో పోరాడుచుండగా అమరులైరి.

వీరు ధర్మ రక్షణ కొరకు, తమ విశ్వాసమును రక్షించుకొనుటకు త్యాగములు సమర్పించి, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందిరి. హ|్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ ఒక పుస్తకములో అనుచరుల గురించి ఇట్లనిరి. ఉపకారము చేయువాడు, బాధలను దూరము చేయు అల్లాహ్‌కు కృతజ్ఞతలు, అతని ప్రవక్తపై దురూద్, సలాం ఎందుకనగా మానవులను, జిన్నాతుల ఇమామ్. పవిత్ర హృదయుడు, స్వర్గము వైపు ఆకర్షించువాడు. వారి అనుచరులపై సలాం. వారు విశ్వాస చెలిమ వైపు దాహముతో పరుగెత్తిరి. అంధకార రాత్రులలో విజ్ఞాన, ఆచరణ కాంతితో ప్రకాశితులైరి. పగలు యుద్ధ వీరులు, రాత్రుల ఆరాధకులు, ధర్మ నక్షత్రములుగా వుండిరి. తమ విజ్ఞాన, ఆచరణ స్థితులను మెరుగుపరచుకొను, రాత్రుల ప్రార్థనల ప్రమాణములను పెంచుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కూడ కల్పించుగాక!

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ ఇస్మాలీయ్ మాలా ఘూలా ముబల్లిఘ్ సిల్సల యుగాండ గారి సద్గుణములను ప్రస్తావించిరి. వారు 25 మే 2018వ తేదీన మృతి చెందిరి. జుమా నమాజ్ తరువాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................